www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ: చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

యాదాద్రి భువనగిరి | బుధవారం 16, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 273 | పేజీలు: 08 | వెల: 5/

# భవిష్యత్‌లో డేటా సిటీగా హైదరాబాద్!

- బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్
- 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,జూలై15(వార్త వేదిక సూర్య): ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్ వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామిక వేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా

మిగతా 2లో..





## తెలంగాణకు అన్యాయం జరగదు

- బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి
- కేంద్ర హోంమంత్రి బండి సంజయ్

కరీంనగర్,జూలై15(వార్త వేదిక సూర్య): తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు.


మిగతా 2లో..

# స్థానిక ఎన్నికలకు అధికారులు రెడీ!

- ఖరారైన ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలు
- రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక

హైదరాబాద్,జూలై15(వార్త వేదిక సూర్య): ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్తా జిల్లాల ఆధారంగా జడ్‌పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల పక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్‌ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్‌శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీసీ స్థానాలు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటుచేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయతీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ

మిగతా 2లో..







## స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

- గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

హైదరాబాద్,జూలై15(వార్త వేదిక సూర్య): తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్‌ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా

మిగతా 2లో..



## జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్

- నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?
- బనకచర్లపై ఏపి ప్రభుత్వం పట్టు
- తెలంగాణ లేఖతో సమస్య జటిలం

న్యూఢిల్లీ, జూలై15(వార్త వేదిక సూర్య): ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు.

మిగతా 2లో..



## ముగిసిన శుభాంశు శుక్లా రోదసీ యాత్ర

- క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి
- ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు

కాలిఫోర్నియా,జూలై15(వార్త వేదిక సూర్య): భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరిగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్‌ఎస్‌కి వెళ్లిన

మిగతా 2లో..



## కాళేశ్వరం కుంభకోణంలో మరో వికెట్ ఔట్

- విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావు అరెస్ట్
- ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తింపు

హైదరాబాద్,జూలై15(వార్త వేదిక సూర్య): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధరరావును ఎసిబి అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. బంజారా హిల్స్‌లో మురళీధరరావు నివాసంలో మంగళవారం తెల్లవారుజాము

మిగతా 2లో..



## ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా

- కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట
- యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం
- ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

న్యూఢిల్లీ,జూలై15(వార్త వేదిక సూర్య): యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు

మిగతా 2లో..

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

ఫోన్ ట్యాపింగ్ కేసు




హైదరాబాద్,జూలై15(వార్త వేదిక సూర్య): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు.

మిగతా 2లో..

## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

- ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక
- మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి
- నల్లగొండ విద్యారంగ అభివృద్దిపై మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,జూలై15(వార్త వేదిక సూర్య): నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ

మిగతా 2లో..

- ప్రస్తుత పరిస్థితుల్లో సక్సెస్‌కు మంత్రం ఇదే
- డిగ్రీలు కాదు... స్కిల్స్ అవసరం
- స్మార్ట్ వర్క్‌తో కూడిన హార్డ్ వర్క్ చేయాలి
- ఆటోమేషన్ వల్ల కొత్త ఉద్యోగాలు వస్తాయి... ఆందోళన వద్దు
- విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం




## లెర్న్... అన్ లెర్న్... రీ లెర్న్..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): 'ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంతో పాటు మనం కూడా మారాలి. కాలం చెల్లిన జ్ఞానాన్ని విడిచిపెట్టి, నిరంతరం నూతన విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే సక్సెస్ మనల్ని వరిస్తుంది' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'లెర్న్, అన్ లెర్న్, రీ లెర్న్' అనేది ఇప్పుడు సక్సెస్ కు ఫార్ములా అని వివరించారు. మంగళవారం మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "మన అమెరికన్ తెలుగు సంఘం(మాట) టాస్క్ ఫ్రీ ఆన్ లైన్ ఐటీ ట్రైనింగ్" సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

'ఒకప్పటిలా చేతిలో డిగ్రీ ఉంటే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. 50 శాతం మంది గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్ లేవని నాస్కామ్ గుర్తించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో కనీస అవగాహన ఉండటం లేదని తేల్చింది' అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు కనుమరుగై పోతాయనే ఆందోళన వద్దు. 2025 నాటికి 8.5 కోట్ల ఉద్యోగాలు రోబోలు, ఏఐ వల్ల పోతే... కొత్తగా 9.7 కోట్లు పుట్టుకొస్తాయని వరల్డ్ ఎకానమిక్ ఫోరం తేల్చింది' అని చెప్పారు. 'చేతిలో డిగ్రీ, ఎమర్జింగ్

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## కాళేశ్వరం కుంభకోణంలో
# మరో వికెట్ ఔట్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం ఆయనను ఎసిబి అధికారులు అరెస్ట్ చేసినట్టు సమాచారం. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్ ప్రాంతాలలో పది చోట్ల ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. మురళీధర్ రావుకి సంబంధిం చిన కుటుంబసభ్యులు బంధువుల ఇళ్లల్లో కూడా తనిఖీలు చేపట్టారు.

ఈ క్రమంలో భారీగా అక్రమ ఆస్తులను ఎసిబి అధికారులు గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మురళీధర్‌రావు కీలకంగా వ్యవహరించిన విషయం విదితమే. కాళేశ్వరం ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టుల కేటా యింపుల్లో భారీగా అవకతవకలు జరిగినట్టు ఎసిబికి ఫిర్యాదులు వచ్చాయి.

వాటి ఆధారంగా ఎసిబి అధికారులు జరిపిన సోదాలలో కీలక పత్రాలు, ఆస్తులకు సంబంధించిన పత్రాలు లభిం చినట్లు సమాచారం. ఇలా ఉండగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావును ఇటీవల కాళేశ్వ రం కమిషన్ విచారించిన విషయం తెలిసిందే. కాళేశ్వరం కమిషన్ జరిపిన విచారణలో మురళీధర్‌రావును అడిగిన ప్రశ్నలకు, తనకు తెలియదని, మర్చిపోయానంటూ సమాధానం చెప్పారు. ఇక విజిలెన్స్ నివేదికలోనూ మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు పేరును చేర్చించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మురళీధర్‌రావు పదవీవిరమణ పొందగా, ఆ తర్వాత ఆయన పదవీకాలాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పొడిగించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆయన కొంతకాలం పాటు పదవిలో ఉన్నారు. మేడిగడ్డ కుంగిపోయిన ఘటన పై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై ఎసిబి కూడా రంగంలోకి దిగి విచారణ జరిపింది. ఈ క్రమంలో కాళేశ్వ రం

ప్రాజెక్టులో గతంలో కీలకంగా పనిచేసిన అధికారుల అవినీతిపైన దృష్టిసారించిన ఎసిబి ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టులో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేసిన నూనె శ్రీధర్‌లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ ఇఎన్సీ మురళీధర్ రావు ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎసిబి అధికారులు ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన ఉన్నారన్న అభియోగంపై ఆయన్ను తాజాగా అదుపులోకి తీసుకుంది. కాళేశ్వరం, మేడిగడ్డ అవినీతి, అవకతవకలపై ఇప్పటికే విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అనేక మందిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. విజిలెన్స్ శాఖ విచారణ అనంతరం 17 మందిపై చర్యలకు సిఫార్సు చేయగా అందులో మాజీ ఇఎన్సీ మురళీధర్‌రావు కూడా ఉన్నారు.

## ముగిసిన శుభాంశు శుక్లా
# రోదసీ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంత రిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీవిస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

## ఉరిశిక్ష తాత్కాలికంగా
# వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపవేసినట్లు సమాచారం.

ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది.ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరపున శామ్యుయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం.

10 లక్షల డాలర్లు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నిమిష కుటుంబం.. హతుడి కుటుంబానికి చెప్పిందని సమాచారం. అయితే, మృతుడి కుటుంబం మాత్రం బ్లడ్ మనీ విషయంలో ఇంకా ఎలాంటి సమాధానం చెప్పలేదని తెలుస్తోంది. ఉరికి గంటల ముందు హతుడి కుటుంబం బ్లడ్ మనీకి ఒప్పుకుంటుందా అన్నది ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న చర్యలకారణంగా ఉరిని యెమెన్ పాలకులు వాయిదా వేశారు. దీంతో బ్లడ్ మనీ చర్చలకు మరోమారు అవకాశం ఏర్పడింది.

# జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరిబనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయ హోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరిబనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.

ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించు కొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరిబనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్న నుందున కొత్త కోర్సులపై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు.

వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు.. హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు.

ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన, మహాత్మగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా



- ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

**ముంబై,జూలై15 (వార్త వేదిక సూర్య):**
టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయిపుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, టెస్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు.
ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 096 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించ గలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటుంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# తెలంగాణకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిగిలిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

# భవిష్యత్‌లో డేటా సిటీగా హైదరాబాద్!

(మొదటి పేజీ తరువాయి)

మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కి చెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం



ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# లెర్న్.. అన్ లెర్న్.. రీ లెర్న్..

(మొదటి పేజీ తరువాయి)

టెక్నాలజీస్‌పై పట్టు ఉంటేనే కొత్త ఉద్యోగాలను సాధించలేరు. క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, అడాప్టబిలిటీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ లాంటి స్కిల్స్ కూడా అవసరం. ఆ దిశగా విద్యార్థి దశ నుంచే కృషి చేయాలి' అని సూచించారు.

'లక్ష్యం అంటూ లేని జీవితం చిరునామా లేని లెటర్ లాంటిది. విద్యార్థి దశలోనే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. ఆ దిశగా నిరంతరం పరిశ్రమించాలి. అపజయాలకు కుంగిపోవొద్దు. తప్పులను సరిదిద్దుకొని మరింత శ్రమించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుంది' అని వివరించారు. 'సాంప్రదాయబద్ధంగా కాకుండా వినూత్నంగా ఆలోచించండి. కొత్త ఆలోచనలకు మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం. స్కిల్ కేపిటల్ ఆఫ్ గ్లోబ్ గా తెలంగాణను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్ వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలి. సమాజం కోసం కూడా ఆలోచించాలి' అని సూచించారు. మాట చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు.

కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట ప్రతినిధులు శ్రీనివాస్, ప్రదీప్, విజయ్ భాస్కర్, నగేష్, కల్యాణి, డా.విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు
# 42శాతం రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

# స్థానిక ఎన్నికలకు అధికారులు రెడీ!

(మొదటి పేజీ తరువాయి)

వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీవల నల్గొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచాయతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్యలో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచాయతీ రాజ్‌శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీలలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## చిలకలగూడ కట్ట మైసమ్మ పోచమ్మ బోనాల పండుగ

### సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జూలై 15(వార్త వేదిక సూర్య):**
చిలకలగూడ శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోనాలు మన సంస్కృతి, మన గర్వం. ప్రతి ఏడాదిలాగే పండుగను భక్తి, శ్రద్ధలతో నిర్వహించేందుకు మేము కట్టుబడి ఉన్నామని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు తెలిపారు డ్రింకింగ్ వాటర్ సదుపాయాలు, కరెంటు సరఫరా,ట్రాఫిక్ నియంత్రణ,శుభ్రత పనులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేందర్,దేవాదాయ ఇన్స్పెక్టర్ అండాలు, ఎస్సై ఆంజనేయులు,ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్,జి హెచ్ ఎం సి ఏ ఈ కౌశిక్,వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్, శానిటేషన్ డి ఈ ఈ వెంకటేష్,ట్రాన్స్ కో ఏ ఈ శ్రీకాంత్,స్ట్రీట్ లైట్ సూపర్వైజర్ శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు కుంతి కృష్ణ, శ్రీనివాస్,అమర్నాథ్, జగన్, దేవేందర్,ధర్మవీర్, నాయకులు సాయి యాదవ్, మురళీ, లక్ష్మి, లలిత, పద్మ, అర్చన, చిట్టి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీపై జాగ్రత్త అవసరం

### - ఎంఎం పాడి పార్క్‌లో అవగాహన క్యాంప్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 15(వార్త వేదిక సూర్య):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి అనుగుణంగా, రంగారెడ్డి జిల్లా క్షయ నివారణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎం పాడి పార్క్‌లో ఒక ప్రత్యేక అవగాహన శిబిరం (క్యాంప్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు సహా 200 మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. క్యాంపులో ఉచిత ఆరోగ్య పరీక్షలు, టీబీ వ్యాధి గురించిన అవగాహన, మరియు అవసరమైన వారికి సలహాలు, మార్గదర్శనం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, టీబీ పూర్తిగా నయం చేయగలిగే వ్యాధి. ఇది పట్ల సమాజం బాధ్యతగా తీసుకోవాలి. ప్రతి ఒక్కరు



ముందుగా పరీక్షలు చేసుకొని, వైద్యులను సంప్రదించాలి,అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ బైక్ హాజర్రై, ప్రజల్లో టీబీపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. కార్యక్రమంలో ఎంఎం పాడి కార్పొరేటర్ మాజీ, రంగారెడ్డి జిల్లా మాజీ డిప్యూటీ హెచ్ విజయ పూర్ణిమ, డాక్టర్ స్వాతి, టీబీ సూపర్వైజర్ రహీం, నరేష్ కుమార్, మధుబాబు, ల్యాబ్ టెక్నీషియన్ అబ్దుల్ సమీ, అలర్ట్ ఇండియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కిరణ్, నర్సులు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

### పూర్వ ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణ చేతుల మీదుగా

## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత

### పిల్లల శారీరక వికాసానికి క్రీడలు అవసరం: ఎస్. బాలకృష్ణ

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 15(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల మాజీ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీ ఎస్. బాలకృష్ణ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల ద్వారా విద్యార్థుల శారీరక దారుఢ్యం పెరుగుతుంది. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ధైర్యం, పట్టుదల, జట్టు స్ఫూర్తి వంటి విలువలు పిల్లల్లో నాటిపోతాయి. చదువుతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.





ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మమత, ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు స్పోర్ట్స్ కిట్లను అందుకున్న అనంతరం ఆనందం వ్యక్తం చేశారు. స్థానికులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. శ్రీ బాలకృష్ణ సేవా దృక్పథాన్ని ప్రశంసిస్తూ పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రేపు సంగారెడ్డిలో (టీయూడబ్ల్యూజే ఐజేయు) కార్యవర్గ సమావేశం

### - జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి, జూలై 15(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం నాడు సంగారెడ్డిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు.
రాష్ట్రంలో, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చిస్తామని వారు పేర్కొన్నారు ముఖ్యంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు చాలా సంవత్సరాలుగా అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వడం లేదని ప్రతి చోట ఏదో ఒక సాకు చెప్పి అధికారులు తప్పించుకుంటున్నారని పేర్కొన్నారు. అందువల్ల అర్హులైన జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతు న్నారని వివరించారు. పాలకులు ఎవరు వచ్చినప్పటికీ అర్హులకు ఇంటి స్థలాల విషయంలో మాత్రం న్యాయం చేయడం లేదని వారు అన్నారు. అందువల్ల ఈ సమస్యను తమ సంఘం తీవ్రంగా పరిగణించి పోరాటం చేస్తుందని వెల్లడించారు. అంతేకాకుండా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అర్హు లైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల విషయంలో ఒక కార్యాచరణను ప్రకటిస్తామని చెప్పారు. హెల్త్ కార్డుల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. తమ యూనియన్ రాష్ట్ర



అధ్యక్షుడు విరాహత్ అలీ, ఉపాధ్యక్షుడు పైసల్ ,ప్రధాన కార్యదర్శి రామ నారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినప్పటికీ ఇంకా న్యాయం జరగడం లేదని వారన్నారు. ఈ సమస్య పైన కూడా జిల్లా కార్యవర్గ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఇటీవల కాలంలో జర్నలిస్టులపై అకారణంగా జరుగుతున్న దాడులపై కూడా చర్చించనున్నట్లు వెల్లడించారు. సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్లో గురువారం ఉదయం 11 గంటలకు జిల్లా కార్యవర్గ సమావేశం జరుగుతుందని వివరించారు.

## పార్టీ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**తొర్రూర్, జూలై 15(వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ పార్టీలో నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్ లు అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను ఖండిస్తున్నామని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అమెరికాలో విలాసమైన జీవితాన్ని వదిలి సేవలందిస్తున్న ఝాన్సీ రెడ్డి పై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఝాన్సీ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయలేదని అన్నారు.పార్టీ హద్దులు దాటితే ఎంతటి వారైనా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు.
అనేక సమావేశాలలో తిరుపతిరెడ్డి నా వారసుడని ఝాన్సీ రెడ్డి చెప్పిందని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కాకుండా ఆయనను గుర్తించిందన్నారు. ఆమెపై దుష్ప్రచారం చేశాడని, ఝాన్సీ రెడ్డిని పాత,కొత్త అనడానికి,ప్రశ్నించే అర్హత తిరుపతి రెడ్డి లేదన్నారు. తిరుపతి రెడ్డి టీం సభ్యుల ఆటలు ఝాన్సీ రెడ్డి దగ్గర సాగవన్నారు.ఝాన్సీ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన కొంతమంది ఆమెపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఝాన్సీ రెడ్డిని మోసం చేసేందుకే కొంతమంది కాంగ్రెస్ పార్టీలో వచ్చారని, ఝాన్సీ రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరుకోరని



హెచ్చ రించారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి వ్యతిరేక కార్యక్రమాలు చేసిన ఏడుగురిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగు మల్లేష్ గౌడ్, చిట్టిమల్ల మహేష్, జాటోత్ బాలు నాయక్, ఎద్దు మహేష్, ధర్మారపు శ్రీనివాస్, వంశీకృష్ణలు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేసినందుకు టిపిసిసి ఉపాధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి జాన్స్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, రాయపర్తి,పెద్దవంగర మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,రెంటాల గోవర్ధన్ రెడ్డి,రామచంద్రయ్య,అచ్చిరెడ్డి, చెవిటి సధాకర్, గుండాల నర్సయ్య,ధరావత్ సోమన్న, వెంకటాచారి, దొంగరి శంకర్,రాజేష్ యాదవ్, సోమిరెడ్డి, అభిరాం, వెలుగు మహేశ్వరి,అనిత రాణి,మహేష్ యాదవ్, పరుశురాములు,నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



**తొర్రూర్, జూలై 15(వార్త వేదిక సూర్య):**
యువత నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ రత్న మాల అన్నారు. అంతర్జాతీయ యువ నైపుణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళ వారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మేరా యువభారత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డిజిటల్ నైపుణ్యాలు, యువ సాధికారత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. మేరా యువ భారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ బానోతు వీరన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... యువత, విద్యార్థులు కృత్రిమ మేధ, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు దక్కుతాయని తెలిపారు. దేశ జనాభాలో 33 శాతం యువత ఉందని, దేశ ప్రగతికి పాటుపడేలా యువత సన్మార్గంలో నడిచేలా ప్రేరణ కలిగించే అంశాలపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పుణ్యం కలిగిన యువతతోనే దేశ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మౌనిక, అధ్యాపకులు ఆసియా తస్నీన్, బిందు, స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఘనంగా ఊరేగింపు, వేడుకలు

### గొర్రెపోతులు, పలహార బండితో అంగరంగ వైభవంగా ఉత్సవం

### కార్తీక్ రెడ్డి నేతృత్వంలో నిర్వహకులకు ఘనంగా సన్మానం

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 15(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో ఘట్టాలు, తొట్టెలతో పాటు ఉడంగడ్డ హనుమాన్ దేవాలయం పరిధిలో నిర్వహించిన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లడ్డు యాదవ్, శివ యాదవ్, ఎన్. రాజేష్ యాదవ్, సందీప్, శ్రవణ్, అరుణ్ ఆధ్వర్యంలో భారీగా దీటైన గొర్రెపోతులతో



పాటు పలహార బండిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలను ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో బస్తీవాసులు తరలివచ్చి పోతురాజుల ఆటపాటలు, నృత్యాలను ఆస్వాదించారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా పాల్గొన్న రాజేంద్ర నగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి నిర్వాహకులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. ఈ వేడుకలు ప్రాంతీయ సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచాయి. కార్యక్రమంలో బిఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మైలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, రాఘవేందర్, గుమ్మడి కుమార్ యాదవ్, మైసిరెడ్డి, జి. రాజు, ప్రవీణ్, ఈశ్వర్, జగదీష్, సురేష్, భూదేవి, సరిత, సునీల్, అశోక్ కుమార్, జగన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌జీవోఎస్ సాయి కాలనీలో పెను ప్రమాదం తప్పింది

### గ్యాస్ సిలిండర్ మంటలు

### - చెన్నమ్మను కాపాడిన అదేట్ల బాలు, దానరాజ్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 15(వార్త వేదిక సూర్య):**
టీఎన్జిఓఎస్ సాయి కాలనీ, మైలార్‌దేవ్‌పల్లిలో మంగళవారం ఉదయం పెద్ద ప్రమాదం తప్పింది. సత్యనారాయణ ఇంట్లో అద్దెకు ఉంటున్న చెన్నమ్మ టీ తయారు చేస్తుండగా గ్యాస్ పైపు నుండి గ్యాస్ లీక్ అయ్యింది. దీంతో సిలిండర్ నుండి మంటలు ఎగసిపడ్డాయి. చెన్నమ్మ కేకలు విన్న ఆదర్శ్ కాలనీకి చెందిన బాలు, ప్రక రెసిడెన్సీకి చెందిన దానరాజ్ అనే ఇద్దరు యువకులు వెంటనే స్పందించి ధైర్యంగా ఇంట్లోకి ప్రవేశించి మంటలను అదుపులోకి తెచ్చారు. వారు వెంటనే 100, 101 నంబర్లకు డయల్ చేసి పోలీసులకు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. మైలార్‌దేవ్‌పల్లి ఎస్ఐ శ్రీ విశ్వనాథ్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు సంఘటనా



స్థలానికి చేరుకుని చుట్టుపక్కల నివాసితులకు గ్యాస్ లీక్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఆదర్శకాలనీకి చెందిన బాలు, ప్రక




రెసిడెన్సీకి చెందిన దానరాజ్ అనే ఇద్దరు యువకులు సాహసాన్ని పోలీసులు, స్థానికులు అభినందించారు. ఎస్ఐ మాట్లాడుతూ, ఇలాంటి అప్రమత్తత, సంయమనం అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## నల్గొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది గోలి అమరేందర్ రెడ్డికి సన్మానం

**నల్లగొండ , జూలై 15 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది మాజీ భారత్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి అమరేందర్ రెడ్డి కి బేర్లింగ్టన్ స్టేట్స్ యూనివర్సిటీ నుండి సోషల్ వర్క్ లో డాక్టరేట్ వచ్చినందున వారికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత అయినటువంటి గోలి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాల కెళ్ళి సోషల్ సర్వీసులో నా వంతు పాత్ర నిర్వహిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని వాటిలో లైన్స్ క్లబ్ రెడ్ క్రాస్ సొసైటీ దాంతోపాటు తెలంగాణ ఉద్యమంలో నా వంతు పాత్రను నిర్వహించానని తెలియజేసినాడు నేను సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చి నిబద్ధతతో క్రమశిక్షణతో న్యాయవ్యవస్థలో రాణించు కుంటూనే వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వచ్చాను, నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు సమాజ సేవ చేస్తూ



ఉంటానని దానితోపాటు మీ అందరి ఆధార అభిమానాలు ఏ విధంగానే కొనసాగే విధంగానేను మా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలియజేసారు. నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే న్యాయవాద సోదరులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని న్యాయవాద వృత్తిని కొనసాగించాలని తెలిపినాడు ఇట్టి కార్యక్రమంలో నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి మరియు జనరల్ సెక్రెటరీ మంద నగేష్ సీనియర్ నాయకులు నేతి రఘుపతి, కంచనపల్లి జవహర్లాల్, గుండె వెంకటేశ్వర్లు, కె.వి ప్రసాద్,అనంతల శంకర్ , మరియు జి వెంకటరమణారెడ్డి,జెనిగాలా రాములు, పి శేఖర్ మరియు నామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మొద్దు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# డిఫెన్స్ రంగంతో పాటు ఆర్థిక నైపుణ్యతను సాధించాలి

**హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ అంజయ్య**

**ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం.**

**బొమ్మలరామారం,జులై 15(వార్తా వేదిక సూర్య):** దేశభద్రతలో కీలకమైన డిఫెన్స్ రంగాలతోపాటు దేశ ఆర్థిక వ్యవస్థపై పూర్తిస్థాయి నైపుణ్యతను ప్రతి విద్యార్థి సాధించాలని హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ డాక్టర్ కోరె రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎం.అంజయ్యలు అన్నారు. మంగళవారం ఎస్ఎస్ టి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కీసర ఆధ్వర్యంలో మండలంలోని రంగాపూర్ హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ కళాశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత తోపాటు విద్యా, ఉద్యోగ నైపుణ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థిక విద్యా రంగంలో విద్యార్థులు రాణించి సైబర్ నేరాలకు గురికాకుండా ప్రతి ఒక్కరిని చైతన్యవంతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. దేశభద్రతతో పాటు దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక విద్యార్థులు కీలకపాత్ర పోషించాలన్నారు. అనంతరం ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్ మాట్లాడుతూ.. సైబర్ మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్టపోతున్నారని సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ పై ఫిర్యాదు చేయడం, బ్యాంకుల నుండి కలిగిన అంతరాయానికి ఇంటిగ్రేటెడ్ అంబుడ్ స్ మెన్ పథకం కింద ఫిర్యాదు ఫైల్ చేయడానికి మార్గాలను దిశా నిర్దేశం చేశారు. బ్యాంకింగ్ రంగంలో గల ఉద్యోగ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండి సమాజ చైతన్యానికి కృషి చేయాలని సూచించారు. డిజిటల్ అరెస్ట్ అంటూ ప్రజలను మోసగిస్తున్న చర్యలపై జాగ్రత్తలను చెప్పారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ బీమా ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాధించే లక్ష్యాలను దిశగా ముందడుగు వేసి ఉన్నతంగా రాణించాలని కోరారు. ఇష్టమున్న రంగాన్ని ఎంచుకొని లక్ష్యాన్ని చేదించాలన్నారు. ధైర్యంగా పరీక్షలను ఎదుర్కొని విజయం సాధించాలని కోరారు.

ఈ ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్ కౌన్సిలర్లు ఉమామహేశ్వరి, భాను, హక్దర్శక్ కోఆర్డినేటర్ మై మూనా, పిడి లెఫ్టినెంట్ పి కె ఎస్ రెడ్డి, ఫ్యాకల్టీ అజయ్, శ్రీశైలం, భాను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారం గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల సమావేశం

**ఆత్మకూరు (ఎం), జూలై 15 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం ) మండలం సింగారం గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు జామ సుధాకర్ అధ్యక్షతన జరిగింది.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, వి.ఎచ్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు,మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో నిర్వహించ తలపెట్టిన పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే అని,వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసా గా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ను



నిలబెట్టుకోవాలని మానవతా కోణం లో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు.ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహాకంగా జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా లో జరిగే జిల్లా సభ కు వృద్దులు వితంతులు వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి మానవతా వాది ఈ మానవీయ పోరాటానికి అండగా నిలవాలని వారు అన్నారు.

నూతనంగా వి.ఎచ్.పి.ఎస్, వృద్ధుల, వితంతువుల చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వి.ఎచ్.పి.ఎస్ చేయూత పెన్షన్ దారుల సంఘం నాయకులు జామ సుధాకర్,ఎంఎస్పీ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మందుల కృష్ణ మాదిగ,బత్తుల స్వామి,కారుపోతుల నర్సింహ్మా,చాట్ల నారాయణ, మందుల రాజయ్య,వాకిటి మల్లా రెడ్డి,మందుల భిక్షపతి, ఎలాకొండ పాండు రెడ్డి,మందుల మల్లయ్య,కొలను చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల మహా ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**రామన్నపేట, జూలై 15(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల విషయంలో 42 శాతం ఆర్డినెన్స్ తీసుకొచ్చి మరోసారి బీసీలను మోసం చేయడానికి కుట్ర చేస్తుందని, 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదింపజేసుకొని షెడ్యూల్ 9 నందు చేర్చడం ద్వారా మాత్రమే శాశ్వత పరిష్కార మార్గం అని, అలా అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు కావడం జరుగుతుంది.లేనియెడల ఆర్డినెన్స్ వల్ల వచ్చే రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్తే సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో హైకోర్టుకు వెళ్తే ఆర్డినెన్స్ ద్వారా తీసుకొచ్చిన 42 శాతం రిజర్వేషన్ను కొట్టివేయడం జరుగుతుంది.కావున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పార్లమెంట్లో బిల్లు




ఆమోదింప చేయాలని నిరసిస్తూ మంగళవారం రోజున హైదరా బాద్ ఇందిరాపార్క్ వద్ద బీసీల మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నా కార్యక్రమానికి రామన్నపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ ,జిల్లా నాయ కులు కన్నెబోయిన బలరాం, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, టీఆర్ఎస్వీ నాయకులు బోయపల్లి నాగరాజు, టిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొని మద్దతు తెలియజేశారు.

# అదరని ఓ..బాటసారి ... జనాలకు జవాబుదారి పాటను విడుదల చేసిన ఎమ్మెల్యే

**మోత్కూరు జూలై 15 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామాన్ని ఇటీవల పైలెట్ ప్రాజెక్టుగా నియమించి ఆ గ్రామాన్ని అభివృద్ధి పథకం నడిపిస్తున్న స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్.పై అదరని ఓ.. బాటసారి జనాలకు జవాబు దారి. అంటూ ఆత్మకూరు (ఎం) మండలం మోదువారిగూడెం గ్రామానికి చెందిన చంద్రగిరి ప్రశాంత్ గౌడ్ పాటను వ్రాసి పాడిన ఈ పాటను ఎమ్మెల్యే స్వగ్రామమైన అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో మంగళవారం నాడు పాటిమట్ల గ్రామ కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి మేరకు వారితో కలిసి



ఎమ్మెల్యే మందుల సామేల్ విడుదల చేశారు. ఈ పాటను అద్భుత రీతిలో వ్రాసిన ప్రశాంత్ గౌడ్ను ఎమ్మెల్యే అభినందించారు.

ఇలాంటి పాటలు మరెన్నో వ్రాసి తెలంగాణ ప్రాంతంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పాటిమాట్ల గ్రామ శాఖ అధ్యక్షులు చిరుమర్తి యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండా రాములు, చల్ల యాదయ్య, బట్టు మొగులయ్య, బండ వెంకట్ రెడ్డి, దండబోయిన సత్తయ్య, కురిమేటి విక్రమ్, రాంపాక ముత్తయ్య, బండ నర్సిరెడ్డి, అన్నవరం శ్రీను, రాచకొండ మల్లయ్య, కురిమేటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి జూలై 15 (వార్తా వేదిక సూర్య):** దళిత విద్యార్థి మృతి కారణమైన సీఈవో శ్రవణ్ కుమార్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ ముఖి గ్రామం పరిధిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ గేటు ఎదుట సీఈఓ నిర్లక్ష్య వైఖరి నిరసనగా దళిత విద్యార్థి బొడ్డు శ్యామ్ చరణ్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. శ్యామ్ చరణ్ మూడునెలల క్రితం యూనివర్సిటీకి వచ్చిసమీపంలోని క్వారీలో మునిగి చనిపోయాడని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని సీఈఓ శ్రవణ్ కుమార్ హామీ ఇచ్చిన అడగడానికి వెళ్లిన కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించి బయటకు నెట్టి వేశారని ఆరోపించారు . తమకు న్యాయం జరిగేంత వరకు దీక్ష కొనసాగుతుందని, కుమారుడి చావుకు యజమాని కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ రిలే దీక్షకు పూర్తిగా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుజిసి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ దళిత విద్యార్థి మృతికి కారణమై, కుల దురహంకారం ప్రదర్శించి అవమానించిన యజమాన్యం పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు



లేకుండా ఆఫ్ క్యాంపస్ ఎలా నడుపుతున్నారని, ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దీక్షలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, నాయకులు భాను ప్రతాప్, బొల్లం రామ్ కుమార్, భరత్, లోకదాస్ శివ, గడ్డం అజయ్, మేడిపల్లి ఏబురాజు , దేవదాసు,డేవిడ్ రాజు, వెలంగని రాజు, పద్మజా విశ్రాంతమ్మ , శాంత కుమారి బొడ్డు రజిని తదితరులు పాల్గొన్నారు.






# బి.సి సంఘం నాంపల్లి మండల యూత్ అధ్యక్షులుగా నాంపల్లి సతీష్

**నాంపల్లి జూలై15(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో బి.సి సంఘం నాంపల్లి మండల యూత్ అధ్యక్షులుగా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి సతీష్ ని నియమిస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమాక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వీరమళ్ళ కార్తిక్ గౌడ్, వేణు,కామిశెట్టి శ్రీనివాస్, బోల్గం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**గట్టుప్పల. జులై15.వార్త వేదిక సూర్య:** గట్టుప్పల మండల కేంద్రంలో ఎస్టీ హాస్టల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్ తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనమును పరిశీలించి బోజనాలు వండేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోని విద్యార్థులకు



నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. హాస్టల్ పాఠశాల భవనాలను పరిశీలించి హాస్టల్ పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ. జె మధవరెడ్డి, మండల విద్యాధికారి అమృత దేవి ,హాస్టల్ వార్డెన్ వీరంజనేయులు, పంచాయతీ సెక్రెటరీ ఎండి షఫి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు నిరంతరం చెపట్టాలి

**గట్టుప్పల జులై.15 వార్త వేదిక సూర్య:** మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో మండల ప్రత్యేక అధికారి రాజశేఖర్



ఎంపిడిఓ మధవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు,పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టాలని, హరితహారం కింద విరివిగా మొక్కలు నాటాలని గ్రామాలలో ఎలాంటి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇంకా ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 15/07/2025,** మంగళవారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 12,96,792/-**

**శ్రీ స్వామి వారికి 550 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 27,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 79,540/- |
| కైంకర్యములు | - | 800/- |
| సుప్రభాతం | - | 6,700/- |
| బ్రేక్ దర్శనం | - | 1,02,300/- |
| వ్రతాలు | - | 13,600/- |
| వాహన పూజలు | - | 2,900/- |
| VIP దర్శనం | - | 1,65,000/- |
| ప్రచారశాఖ | - | 4,500/- |
| పాతగుట్ట | - | 7,980/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,82,000/- |
| యాదఋషి నిలయం | - | 37,668/- |
| సువర్ణ పుష్పార్చన | - | 22,832/- |
| శివాలయం | - | 4,850/- |
| శాశ్వత పూజలు | - | 10,000/- |
| పుష్కరిణి | - | 250/- |
| ప్రసాదవిక్రయం | - | 5,98,070/- |
| లాకర్స్ | - | 120/- |
| అన్నదానం | - | 8,619/- |
| ప్రసాద వితరణ | - | 5000/- |
| లీజస్ | - | 5,000/- |
| ఇతరములు | - | 16,563/- |






## మల్లన్నపై దాడి హేయమైన చర్య..

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిలిమల్లు



**మోత్కూరు, జూలై 15 (వార్తా వేదిక సూర్య):** బడుగు,బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న బీసీల ఆశాజ్యోతి ఎమ్మెల్సీ తీర్మారు మల్లన్న పై తెలంగాణ జాగృతి సంస్థ నాయకులు మల్లన్నపై హత్యాయత్నం, ఆయన క్యూ న్యూస్ కార్యాల యంపై దాడులు చేయడం హేయమైన చర్య అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు అన్నారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బహుజన బిడ్డగా బీసీలను చైతన్యం చేస్తూ రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ అయినటువంటి కల్వకుంట్ల కవిత తమ సంస్థ ద్వారా దాడులు చేయించడం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. మల్లన్న పై దాడులు చేసిన ఎంతటి వ్యక్తులైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు. మల్లన్న పై దాడులు వెనక ఎమ్మెల్సీ కవిత పాత్ర ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విచారించి ఆమె శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు.

## సియం సహాయనిధి చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 15 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీకి చెందిన రొమ్ముల కృష్ణయ్యకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 24000 రూపాయల చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాచకొండ జంగయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఎవరు అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందుల పాలు కాకూడదు అని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సహకారంతో గ్రామంలో అనేక మందికి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుంది అని ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడూరు బీరప్ప, కందాల ఎల్లయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, నీళ్ల గాలయ్య, మాజీ వార్డ్ మెంబర్ బాలగోని మల్లేష్, గుత్తి నరసింహ, ఐఎన్టీయూసీ మండల కోశాధికారి చెరుకుపల్లి సత్తయ్య, కోడూరు నరసింహ, కోడూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్ అయిలయ్య

**మోత్కూరు, జూలై 15 (వార్తా వేదిక సూర్య):** ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు జరిగిన గాయంతో హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది మోత్కూరులో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి ని



ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం నాడు పరామర్శించారు. సోమిరెడ్డి యోగక్షేమాలను అయిలయ్య తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విమల,వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ఇందిరాపార్క్ వద్ద జరిగే బీసీ ప్రజా ప్రతినిధుల ఫ్రంట్ సభకు వెళ్లిన మోత్కూరు బీసీ సంఘం నాయకులు

**మోత్కూరు, జూలై 15 (వార్తా వేదిక సూర్య):**
బీసీ ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం నాడు బీసీ ప్రజా ప్రతినిధుల ఫ్రంట్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాకు మోత్కూరు నుంచి బీసీ సంఘం నాయకులు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ సంఘం నాయకులు పొన్నె బోయిన రమేష్,, జంగశ్రీను, చౌగోని సత్యం గౌడ్, కొండ సొంమల్లు, గనగాని రాజేష్, గజ్జి మల్లేష్, అన్నందాసు విద్యాసాగర్, దండ్ల కళ్యాణ్, చేత రాశి వెంకన్న , జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.







## రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం

# మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతున్న బిజెపి

- సాగునీటి ప్రాజెక్టుల కోసం జిల్లాల అష్టదిగ్బంధంకు సిద్ధం కావాలి
- అసమానతలు లేని సమాజ నిర్మాణం కమ్యూనిస్టు లక్ష్యం
- దేవరకొండలో నల్లగొండ జిల్లా 23వ, సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**దేవరకొండ, జూలై 15(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతుందని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నా రని. అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు.మంగళవారం నల్లగొండ జిల్లా 23వ,జిల్లా మహాసభ దేవరకొండ పట్టణంలోని అమరజీవి మందడి నర్సింహా రెడ్డి ప్రాంగణం (సాయి రమ్య ఫంక్షన్ హాల్)లో నిర్వహించారు. మహాసభకు ముందు సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట రెడ్డి సిపిఐ పతకాని ఎగురవేశారు మహాసభ



ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు.

మావోయిస్టులు అంటే ఎవరో కాదని,వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరుతో చంపడం అటవీక న్యాయమా అని ప్రశ్నించారు. దేశంలో మావోయిస్టులను చంపుతుంటే ప్రశ్నించింది సిపిఐ మాత్రమేనని. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి కగార్ ఆపరేషన్ ఆపాలని నిలదీసిందన్నారు. దేశంలో దోపిడీ చేసేవారు చట్టసభలలో ఉంటే ప్రజల కోసం పనిచేసేవారు అడవులలో, రోడ్లమీద ప్రజల మధ్య ఉంటే పాలకులు వీరిపై అక్రమంగా పెట్టిన కేసులతో, నిర్బంధంతో జైల్లో ఉన్నారని వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. భారతదేశంలో ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందన్నారు. వివిధ కారణాల వల్ల విడిపోయిన కమ్యూనిస్టులంతా బేషజాలాలు వదిలేసి ఒక తాటిపై వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చు అన్నారు. గత పదేళ్ల రాష్ట్రంలో నియంతృత పోకడ అవలంబించిన కేసీఆర్ ను గద్దె ఎక్కనివ్వకుండా ఓడించడంలో సిపిఐ ప్రధాన భూమిక పోషించిందన్నారు.

ఆగస్టు మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అధిక స్థానంలో గెలు పొందాలని ప్రస్తుతం నడుస్తున్న పొత్తు ధర్మాన్ని పాటించడంతోపాటు స్థానికంగా ఉన్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ బాలాన్ని చూపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకుండా ఉపఎన్నికల్లో బిజెపి ఓడించడం జరిగిందన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్‌కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిపిఐ అనేక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు.

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూల నుండి లక్షలాదిమంది తరలివస్తున్నారని ఈ జిల్లా నుండి కూడా లక్షలాది మంది కమ్యూనిస్టులకు ఊహించని పరిణామాలు

### ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిజాన్ని అంతం చేయలేరు : మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కధార్ పేరుతో కమ్యూనిజంని అంతం చేయాలని చేస్తున్న కుట్రలు సమంజసం కాదని కమ్యూనిజం అజేయమని కమ్యూనిజానికి అంతం లేదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు దేశంలో మతోన్మాదం



రోజురోజుకు పేట్రేగిపోతుందని అధికారం ఓట్ల కోసం బిజెపి మతోన్మాద ఎజెండా ఎంచుకొని ప్రజలకు మధ్య చిచ్చు పెట్టదు అధికారాలను కోసం పాకులాడుతుందని దేశ యువత ప్రజాస్వామ్య వాదులు ఆలోచించి బిజెపి చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దోపిడిదారులకు బడా బాబులకు ప్రభుత్వ రంగ సంస్థలను రారాదత్తం చేస్తున్న దాని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆయన అన్నారు దేశంలో కమ్యూనిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయని రాబోవు రోజుల్లో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కాల పరిమితి, అధిక నిధులు కేటాయించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

కెసిఆర్ ప్రభుత్వం గత పదేళ్లలో జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ డిపిఆర్ ఆమోదించకుండా ప్రాజెక్టుకు ఎక్కడినుండి నీరు తెస్తారో అనేది స్పష్టత లేకుండానే ప్రారం






భించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టుకు 1800 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని కేవలం నిధులు కేటాయించడమే కాకుండా కాల పరిమితి ప్రకటించి అధిక నిధులు కేటాయిస్తే తప్ప పూర్తి కాదని పేర్కొన్నారు. గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించుకోవాలని ప్రయత్నంలో భాగంగానే బనకచర్ల ప్రాజెక్ట్ ప్రస్తావన ముందుకు వస్తుందని బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ కరువు పీడితతో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యం వెదజల్లుతుందన్నారు.

ఇప్పటికే చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని స్పష్టం చేశారు.

ఈ మహాసభకు పల్లా దేవేందర్ రెడ్డి, టి వెంకటేశ్వర్లు, బొల్లె మంజుల అధ్యక్ష వర్గం వహించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి,ఉజ్జిని రత్నాకర్ రావు,ఉజ్జిని యాదగిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజ చారి,బొడ్డుపల్లి వెంకటరమణ, బంటు వెంకటేశ్వర్లు, బొల్లురి నర్సింహా, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, వల్లమల్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేస్తున్న ప్రభుత్వం



**ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలలో ఉన్న లబ్ధిదారుల ఆనందం...**

**మోత్కూరు, జూలై 15 (వార్తా వేదిక సూర్య):**
గత అసెంబ్లీ ఎన్నికల ముందు నిరుపేదలందరికీ సొంతింటి సాకార నెరవేర్చడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది జూన్ 2వ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టింది. గత పదేళ్ళలో ఇండ్ల కోసం ఎంతో ఎదురు చూశామని... కానీ నాటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణాలకు దృష్టి పెట్ట లేదని పేదలకు ఇండ్లు లేక గుడిసెలలో, శిదిలవస్థలలో పెంకుటిళ్లలో.. జీవన ప్రయాణం కొనసాగించామని నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు పేర్కొంటున్నారు.. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయలు చొప్పున దశలవారీగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దాదాపు ,70 ,80 ఏళ్ల అప్పటి పెంకుటిల్లలో జీవిస్తున్న తమకు



ఇందిరమ్మ ఇల్లు మంజూరు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని నూతన ఇండ్లు మంజూరైన లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం సంతోషం...

సుమారుగా. ,70 ,80 . క్రితం మా అత్త, మామ "లు నిర్మించిన పెంకిటిల్లు గత 6 ఏళ్లుగా శిథిలావస్థకు మారింది..అప్పటి నుంచి ప్రభుత్వం ఇల్లు ఎంతోగానో ఎదురు చూశాం... గత ప్రభుత్వం హయాంలో ఇండ్లు ఎక్కడ సక్రమంగా ఇవ్వలేదు...కాంగ్రెస్ పార్టీ ఎన్నిక ముందు నిరుపేదలకు ఇచ్చిన హామీని అమలు చేయడం రాష్ట్ర ప్రజలు సంతోషిస్తున్నారు. మాలాంటి నిరుపేదలకు ఇందిరమ్మ మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉంది...ఇల్లు మంజూరు చేసిన ఈ ప్రజా ప్రభుత్వానికి మా కుటుంబం. ఎప్పటికీ రుణపడి ఉంటాం.

**- ఎర్రవెల్లి స్వప్న, ఇందిరమ్మ లబ్ధిదారులు కొండగడప.**

# వెల్లంకిని సందర్శించిన తమిళనాడు బృందం

**రామన్నపేట, జులై 15(వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండల పరిధిలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ టీం తమిళనాడు అధికారుల బృందం పర్యటించారు.

ఈ సందర్భంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం రైతు వేదిక పల్లె ప్రకృతి వనం గ్రంథాలయం నర్సరీ మరియు ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠాలు బోధించిన విధానాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు



అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి నాణ్యతగా రుచిగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల అమలు బాగుందని ప్రజలు వీటిని ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్, ఎంపీడీవో శ్రీరాములు, ఎంపీ ఓ రవూఫ్ అలీ, గ్రామ ప్రత్యేక అధికారి ఆశిష్ రాఘవ, ఏపీవో వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ సుచరిత, పంచాయతీ కార్యదర్శి మోహన్, గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే పల్లాని పరామర్శించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జూలై 15(వార్త వేదిక సూర్య):**
ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, అర్వపల్లి నర్సింహ,సంకు కొండల్ రెడ్డి,బొడ్డుపల్లి మహేందర్,గోలి గిరి, తదితరులు ఉన్నారు.

## గుడి నిర్మాణానికి 50వేల విరాళం అందజేస్తున్న బొల్లు గోవింద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దేవరకొండ, జూలై 15(వార్త వేదిక సూర్య):**
పెద్ద ఆడిశేర్లపల్లి మండలంలోని అంగడిపేట గ్రామంలో తుల్జా భవాని గుడి నిర్మాణానికి బొల్లు గోవిందు యాదవ్ 50వేల రూపాయలు విరాళముగా అందజేశారు



గ్రామ పెద్దలు రామావత్ చిరంజీవి రామావత్ స్వామి రామావత్ జగన్ రామ్ రామావత్ రామ్ చంద్ ముని తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఆర్డీవోకి వినతి పత్రం

**దేవరకొండ, జూలై 15(వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామం గిరిజా నగర్ తండా బొల్లిగుట్ట తండా ఎన్ హెచ్ 167 జాతీయ రహదారి రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలని కొండ భీమనపల్లి గ్రామ ప్రజల పక్షాన ఎర్ర ఆంజనేయులు బొడ్డుపల్లి సత్యనారాయణ కడారి నాగరాజు ఎర్ర యాదయ్య ఆర్డిఓ రమణారెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు నిత్యము వందలాదిగా పెద్ద పెద్ద వాహనాలు కార్లు బస్సులు బైకులు ఆటోలు లారీలు అనేక రకాలైనటువంటి వాహనాలు నిత్యం కొండ భీమనపల్లి గిరిజన నగర్ తండా



బొల్లిగుట్ట తండా మీదుగా వెళ్తుంటాయి వెళ్లే మార్గంలో డివైడర్ లేక అనేకమైన యాక్సిడెంట్లు అయి ప్రజలకు ప్రాణ నష్టం జరుగుతుంది విద్యార్థులు ఉద్యోగస్తులు వ్యాపారవేత్తలు రాజకీయ ప్రముఖులు రైతు కూలీలు సకలజనులు యాక్సిడెంట్లకు గురై ప్రాణ నష్టం సంభవించింది పశువులు బర్రెలు, గొర్రెలు పెంపుడు జంతువులు యాక్సిడెంట్ జరిగి తీవ్ర గాయాలయి చనిపోయాయి ఇట్టి సమస్యను తరిత గతిన కొండ భీమనపల్లి గిరిజనగర్ తండా బొల్లి గుట్ట తండా ఉమ్మడి గ్రామంలో 167 నేషనల్ హైవే రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి యాక్సిడెంట్లను ప్రాణ నష్టాన్ని నివారించాలని అనేక కుటుంబాలకు యాక్సిడెంట్ జరిగి దిక్కు తోచని స్థితిలో కుటుంబాలు వీధిన పడ్డాయని వారు విజ్ఞప్తి చేశారు.

## గడువు తీరిన పాత విడి భాగాలు, ఐటీ విభాగానికి చెందిన కంప్యూటర్లు, ఫర్నిచర్ వేలం

### జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్

**నల్లగొండ,జూలై 15 (వార్తా వేదిక సూర్య):** జిల్లా పోలీస్ కార్యాలయంలోని గడువు తీరిన వివిధ రకాల పాత టెంట్లు,ఐటీ విభాగానికి చెందిన కంప్యూటర్లు, పర్నిచర్ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం తేది 19-07-2025 శనివారం రోజున ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్



కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ వేలంలో వివిధ రకాల పాత టెంట్లు,ఐరన్ లీడింగ్ చైన్లు, కార్పెట్లు,హెల్మెట్లు,ఐటీ విభాగానికి చెందిన పర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు,తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని అన్నారు. వేలంలో పాల్గొనేవారు శనివారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనగలరని తెలిపారు. పూర్తి వివరాల కొరకు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ ని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 8712670169

# 35 మంది విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ప్రభుత్వ నిర్లక్ష్యమే

### బిఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్

**దేవరకొండ, జూలై 15(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం, ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిందనే విషయం తెలుసుకున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ..దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ దేవరకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లకు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిన్న సాయంత్రం పెట్టిన చికెన్ తినడం తోటి వారికి ఫుడ్ పాయిజన్ అయిందని విద్యార్థులు తెలిపారు.

నిన్న రాత్రి నుండి వారికి వాంతులు విరోచనాలు అయి తున్న వారిని ఆసుపత్రికి తరలించకుండా ఉదయం 10:00 గంట లకు పరిస్థితి చేయి దాటడం 35 మంది విద్యార్థులను ఆసుపత్రికి తరలించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వము విద్యార్థుల పట్ల ఎంత ఆజాగ్రత్తగా ఉన్నదో దీన్నిబట్టి మనకు తెలుస్తాఉన్నది. హాస్టల్ అశుభ్రంగా ఉన్నదని , వారానికి ఒకసారి మరుగుదొడ్లను పరిశుభ్రం చేస్తారని, గర్ల్స్ హాస్టల్‌లో బాయ్స్ వర్కర్స్ పనిచేయడం ఏంటని, వారు ఆవేదన వ్యక్తం చేశారు, రెండు సంవత్సరాలుగా కావస్తున్న, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ఇట్లాంటివి పునరుత్వం కాకుండా చూడాలని, ఇలా అయితే ప్రభుత్వ పాఠశాలలపై, ప్రభుత్వ హాస్టళ్లపై, మారుమూల



గ్రామాల్లో ఉన్న నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పోతుందని, ప్రభుత్వం ఇకనైనా మేలుకొని విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలి, ఉచిత పథకాలు ఏమి వద్దు, ఉచిత నాణ్యమైన విద్య ఒక్కటి ఇస్తే చాలు, ప్రభుత్వ సొమ్మును విద్యార్థుల బాగు కోసం ఖర్చు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని, విద్యార్థులకు ఎల్లవేళలా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కుమార్, ఉపేందర్, శివరాజ్, గణేష్ తదితరులు ఉన్నారు.

# విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధిపై మంత్రి సమీక్ష

**నల్లగొండ, జూలై 15 (వార్తా వేదిక సూర్య):**
నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని, వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు.

డా.బి.ఆర్.అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కాలేజీ, స్కూల్ ఎడ్యుకేషన్‌పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళ వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూని వర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్సిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్నందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు.

వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది నా చిరకాల



కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు.

ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా, సాంకేతిక, ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక

**నల్లగొండ, జూలై 15 (వార్తా వేదిక సూర్య):**
జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగదిని, డైనింగ్, పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో గణితం పై ప్రశ్నలను అడిగి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ పై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు అందించే భోజనం పట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని ఆదేశించారు. భోజనం,పారిశుధ్య లోపం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలిగినట్లయితే కఠిన చర్యలు



తీసు కుంటామని తెలిపారు. భోజనం,పారిశుధ్యం ఈ రెండు అంశాలపై పూర్తి శ్రద్ధ నిబద్ధతతో పనిచేయాలని, వంట గదులు, డైనింగ్ తో పాటు, పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ప్రభుత్వం భవిత కేంద్రాలకు సరఫరా చేసిన ఆట వస్తువులు ,ఇతర సామాగ్రిని పరిశీలించి సంబంధిత స్టాక్ రిజిస్టర్ లో కేంద్రం ఇన్చార్జిగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి పై వచ్చిన దరఖాస్తుల వివరాలను పరిశీలించారు.భూ భారతి దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని చెప్పారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, గుర్రంపోడు మండల ప్రత్యేక అధికారి , జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డి ,డీఈఓ బిక్షపతి, గుర్రంపోడు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ యాదగిరి,డి ఈ పరమేష్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ప్రత్యేక అధికారి విజయశ్రీ, ఇతర అధికారులు ఉన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరిని సభను విజయవంతం చేయాలి

### జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ,జూలై 15 (వార్తా వేదిక సూర్య):** ఆగస్టు మూడో తేదీన హైదరాబాద్లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే వైశ్య రాజకీయ రణ బేరిసభను విజయవంతం చేయాలని,వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ కోరారు .మంగళవారం జిల్లా ఆర్యవైశ్య సంఘం భవనంలో రణభేరి కి సంబంధించిన పోస్టర్లు ఆయన ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కాచం సత్యనారాయణ మాట్లాడుతూ వైశ్య రాజకీయాలను బేరి సభ వైశ్యుల ఆత్మగౌరవం కోసం వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 3న తెలంగాణ జిల్లాలోని అన్ని మండలాల నుంచి వేలాదిగా ఆర్యవైశ్యులు తరలివచ్చి సభను విజయవంతం చేసి తమ సత్తా ఏంటో చూపించాలని కోరారు. ఒకప్పుడు వైశ్యుడు అని గర్వంగా చెప్పుకునే వారమని ఇప్పుడు వైశ్యుడు అంటేనే చిన్న చూపు చూస్తున్నారని తమ ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం వైశ్యులు ముందుకు రావాలన్నారు .వైశ్యుల జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డబ్ల్యూ ఎస్ వర్గీకరణ చేయాలని ,వైశ్య కమిషన్ స్థాపించాలని, కులగనన నివేదికలోని అగ్రవర్ణాల వివరాలు కులాల వారిగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవులు వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు, వైశ్యులకు ఇరవై ఐదు శాతం సీట్లు కేటాయించాలని విదేశీ విద్యా సహాయ నిధి ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటు అందించాలని వైశ్య బందును ప్రారంభించాలని డిమాండ్ చేశారు, వైశ్యరాజకీయ రణభేరి సభలో పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలని కోరారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యధర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అథిదిగా వైశ్యవికాస వేదిక చైర్మెన్ డా.కాచం సత్యనారాయణ, గౌ సలహాదారులు కోటగిరి దైవాధీనం, బుక్కా ఈశ్వరయ్య,జిల్లా మహిళ అద్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి, అదనపు ప్రధాన కార్యధర్శి నాళ్ళ



వెంకటేశ్వర్లు, యామమురళి పట్టణ అధ్యక్షులు రేపాల బద్రాద్రి రాములు, ఓరుగంటిపరమేశ, నల్లగొండ శ్రీనివాస్, వీరెల్లి సతీష్, గుర్రం పూడ్ మండల అద్యక్షులు చాణిక్య,కనగల్ మండల అద్యక్షులు కొత్తమాసు ప్రభాకర్, ఉప్పల కోటయ్య.బికుమల్ల రవిందర్, జానయ్య, కాసంశేకర్, సోమ చంద్రశేఖర్ కాసంశోభారాణి, తల్లం గిరి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా చెక్కు అందుకున్న వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి

**చిట్యాల, జూలై 15(వార్త వేదిక సూర్య):** నేషనల్ కో ఆపరేటివ్ డెవెలప్ మెంట్ కార్పోరేషన్.ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ సంస్థ కి వెలిమినేడు వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎంపికైన సందర్భంగా మంగళవారం రోజున హైదరాబాదులో ప్రొ!జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో జరిగిన తొలి విడుత చెక్కుల(3,16,000/-) పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కులను అందజేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును పొందిన వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి. ఈ కార్యక్రమంలో డీసీఓ పత్యా నాయక్ ,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ లు, ఎఫ్ పి ఓ ఎంపికైన పిఎసిఎస్ చైర్మన్ లు, సీఈఓ లు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘునారెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కృషి వల్ల వెలిమినేడు వ్యవసాయ పరపతి సంఘం నేషనల్ కోపరేటివ్ డెవలప్ ఎంపిక అయిందని వేముల వీరేశం కు వెలిమినేడు పిఎసిఎస్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్, జూలై 15(వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు 13,వ వార్డు వెంకటరమణ కాలనీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య  చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బత్తుల విప్లవ్, మోగుదాల రమేష్, వర్కాల కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ, అంతటి బాలరాజ్, సంధగల్ల సతీష్,పాక చిరంజీవి, మాజీ సర్పంచ్ బొంగు జంగయ్య, తూర్పునూరు రవి గౌడ్,  ఆంజనేయులు చారి,గోపాల్, గోవింద్, వెంకటేశం, బాబు,రమేష్ గంగారం,నాగేష్ మల్లేష్, శీను తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జడ్పీ సీఈవో శోభారాణి

**చౌటుప్పల్, జూలై 15(వార్త వేదిక సూర్య):**చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చెట్లు నాటిన అనంతరం ఇందిరమ్మ ఇళ్ల



నిర్మాణం పరిశీలన మంగళవారం జెడ్పీ సీఈఓ శోభారాణి  పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సందీప్ కుమార్ పంచాయత్ రాజ్ ఇంజనీర్ హరీష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి ఇందిరమ్మ కమిటీ సభ్యులు అత్తాపురం భూపాల్ రెడ్డి  ఐకేపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**తుర్కపల్లి, జూలై 15(వార్త వేదిక సూర్య):**
తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో 12 మంది లబ్ధిదారులకు గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రెస్టీంగులను మంగళవారం తహసిల్దార్ దేశ నాయక్




అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హుల అందరికీ విడుదలవారీగా ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు బొత్త రాములు, షాగా బాలరాజు, జూపల్లి తిరుపతి, ఆలేటి జ్యోతి శ్రీశైలం ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి నవీన్, లబ్ధిదారులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కే.జే.కే.ఎస్ మండల అధ్యక్షులు బిక్షపతి గౌడ్‌ని పరామర్శించిన (మోకుదెబ్బ) జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్

**మోటకొండూరు /వార్తా వేధిక సూర్య:**
కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొడిగె బిక్షపతి గౌడ్  ఇటివలా అనారోగ్యం కారణంగా ముత్తిరెడ్డిగూడెంలోని వారి నివాసంలో డాక్టర్ల సలహా మేరకు



బెడ్ రెస్ట్ లో ఉన్నారు. మంగళవారం వారిని మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్  పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఆయనతో పాటు మోకుదెబ్బ నాయకులు దూడల సిద్దయ్య గౌడ్, దూడల వీరస్వామి గౌడ్, మొరిగాడి ఉప్పలయ్య గౌడ్, దూడల లక్ష్మణ్ గౌడ్, దూడల రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ గోపగోని సుజాత ఆశయాలను సాధిస్తాం..

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్

**చౌటుప్పల్, జూలై 15(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మాజీ వార్డు సభ్యురాలు సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు గోపగోని సుజాత మూడవ వర్ధంతి చౌటుప్పల్ సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కమ్యూనిస్టులను విమర్శించడం చాలా సులభం కానీ ఈ కాలంలో కమ్యూనిస్టుగా పుట్టడం, కమ్యూనిస్టుగా మరణించడం, అంటే మహాత్ములతో సమానమని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ అన్నారు. గోపగోని సుజాత వార్డు సమస్యల మీద అనేక ఉద్యమాలు చేసి



ప్రజా సమస్యలను పరిష్కరించిన గొప్ప మహిళ నాయకురాలని అన్నారు. ఆమె పోరాటాల ఫలితంగా రెండవసారి తన భర్త గోపగోని లక్ష్మణ్ ని మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిచి సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అమరజీవి గోపగోని సుజాత ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు శాఖ కార్యదర్శి ఎం డి ఖాయం అధ్యక్షత వహించగా. నాయకులు. చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బండారు నరసింహ, ఉష్కాగుల శ్రీను, బత్తుల దాసు, ఉష్కాగుల రమేష్, మాజీ వార్డు మెంబర్. జట్టంగి కృష్ణ, బత్తుల విప్లవ్, చింతకింది పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, ఎండి కాసిం, మహేష్, గంట శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి



### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి : యాదాద్రి జెడ్పి సీఈఓ శోభారాణి

**చౌటుప్పల్, జూలై 15(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని
దండు మల్కాపూర్ గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చెట్లు నాటి నీరు పోశారు. గ్రామస్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఈఓ శోభారాణి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సందీప్ కుమార్,



పంచాయత్ రాజ్ ఇంజనీర్ హరీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అత్తాపురం భూపాల్ రెడ్డి, ఐకేపీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ ఫోరం చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులుగా శ్యామ్ సుందర్ రెడ్డి

### నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్

**చౌటుప్పల్, జూలై 15(వార్త వేదిక సూర్య):**
సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరమ్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులుగా లక్కారం, చౌటుప్పల్  టౌన్ చెందిన దేవిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం జిల్లా అధ్యక్షులు బండిగారి వెంకటేష్ అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసి, హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనా శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం





ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.


# భూస్వాముల కుట్రల నుండి బొప్పారం గ్రామ పేదల భూములను కాపాడాలి

### ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి

**నల్లగొండ, జూలై 15 (వార్తా వేదిక సూర్య):** " 2000 సంవత్సరంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వం కేతపల్లి మండలం బొప్పారం గ్రామంలో సర్వే నెంబర్లు 175 నుండి 190 వరకు 50 ఎకరాల ప్రభుత్వ భూమిలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చిన చెట్టు పట్టాల ఆధారంగా 25 సంవత్సరాలుగా పేదలు సేద్యం చేస్తున్నారు. 1960లో మూసి ప్రాజెక్టుకు తమ భూముల్ని విక్రయించిన భూస్వాములు మళ్లీ భూముల పైకి వచ్చి పేదలను భయభ్రాంతులను చేయడాన్ని పోలీసు, రెవెన్యూ పేదలకు రక్షణ కల్పించాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు సేద్యం చేస్తున్న అర్థ ఎకరానికి రైతుబంధు పట్టాలను ఇవ్వాలని" ప్రజా పోరాట సమితి (పి ఆర్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు.

ఈరోజు నల్లగొండలోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తూ పేదలను ఉద్దేశించి మాట్లాడారు.

"గత మూడు సంవత్సరాలుగా తప్పుడు రికార్డులతో పేదల భూమి తమదే అని భూముల యొక్క హద్దులు చెరిపివేయడం, నీటి



పైపులను ధ్వంసం చేయడం లాంటి వాటితో పేదలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు వ్యవహరిస్తున్నారని 1952 ఖాసరా రికార్డును చూడడం కాకుండా 1960లో మూసి ప్రాజెక్టుకు వారు విక్రయించిన భూముల ఆధారంగా ఇవి పేదలవని రెవెన్యూ తేల్చాలని" అయన అన్నారు. ప్రతిసారి భూస్వాములకు అవకాశం లేకుండా పేద ప్రజల భూములుగా వాటిని డిక్లేర్ చేయాలని ఆయన కోరారు. 960లో మూసికి విక్రయించిన భూములను నీటిపారుదల శాఖ వీటిని సవాల్ చేసి నిలబడాలని భూస్వాములకు లొంగిపోవద్దని, రెవెన్యూ శాఖ ప్రత్యక్షంగా పరిశీలన జరిపి పేదల హక్కులను నిలబెట్టి రైతుబంధు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ ధర్నాలో ప్రజా పోరాట సమితి (పిఆర్పిఎస్) జిల్లా కార్యదర్శి దుర్గం జలంధర్, పి ఆర్ పి ఎస్ సి జిల్లా ఉపాధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, దుర్గం మల్లయ్య దుర్గం పరశురాములు, దుర్గం లింగయ్య, దుర్గం జానకి రాములు, దుర్గం కాశి రాములు, దంకెల మల్లయ్య, గుండగోని రాములమ్మ మరియు పేదలు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

### సివరేజ్ ప్లాంట్‌ను ఉపయోగంలోకి తేవాలి. సిపిఎం డిమాండ్

**నల్లగొండ, జూలై 15 (వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ పట్టణంలో అస్తవ్యస్తంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతుందని ఇల్లు ఉన్న చోట కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపార అభివృద్ధి కోసం ఖాళీ ప్లాట్ల దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎక్కువగా సాగుతున్నాయని,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. గత 20 సంవత్సరాల క్రితం మొదటి విడత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో పైప్ లైన్లు వేసి శివరేజ్ ప్లాంట్ నిర్మాణం చేయకుండా వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వోగం చేయడమే కాకుండా మ్యానువల్స్ పొంగి మురికి నీరు బయటకి వచ్చి దుర్వాసనతో ప్రజలు అనారోగ్యాలకు గురైతున్నారని అన్నారు. ఇప్పుడు రెండో విడత అండర్ గ్రౌండ్



డ్రైనేజీ కవర్ గాని ప్రాంతాలలో యుజిడి పనులు చేస్తామని నిధులు మంజూరు చేసి ప్రాధాన్యత క్రమంలో ప్రజలు నివాసం ఉన్న పానగల్లు, పెద్ద బండ, విలీన గ్రామపంచాయతీలో యు జి డి పనులు చేయకుండా ఖాళీ ప్లాట్ల దగ్గర యూజీడి నిర్మాణ పనులు చేయడం రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే అని అన్నారు. యు జి డి పనులు చేసిన దగ్గర పెద్ద పెద్ద గుంతలు పడడం వలన మాన్యువల్స్ రోడ్డు పైకి ఉండడం వలన ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మాన్యువల్స్ క్యూరింగ్ సరిగా లేకపోవడంతో కూలిపోతున్నాయని వెంటనే వాటిని సరిచేస్తూ యూజీడి నిర్మాణం జరిగిన ప్రతి చోట  సిసి రోడ్ల నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సివరేజ్ ప్లాంట్ పూర్తిచేసి యూజీడి పైప్ కనెక్షన్ ఇచ్చి ఉపయోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మ్యానువల్స్ పొంగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలం ప్రారంభమైనందున రోడ్ల వెంట చెత్తాచెదారం, మురికిగుంటలు లేకుండా చూడాలని కోరారు. పట్టణంలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్స్ లలో డాక్టర్లు మందులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని  వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో 6గురికి గాయాలు

**చౌటుప్పల్, జూలై 15 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ క్రాస్ రోడ్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్టుగా చౌటుప్పల్ ఎస్సై కనకటి యాదగిరి తెలిపారు. ఎస్సై కలిపిన వివరాల ప్రకారం శెట్టి నాగరాజు అను అతను తన ఆటో నెంబర్ టీఎస్ 30 టి 8015 గల దానిలో వెలిమినేడు గ్రామం వద్ద అదే గ్రామానికి చెందిన 5గురు ప్యాసింజర్లను ఎక్కించుకొని చౌటుప్పల్ పట్టణంలోని అమ్మానాన్న అనాధ ఆశ్రమం వద్దకు వస్తుండగా వలిగొండ ఎక్స్ రోడ్ వద్ద విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు టిజీ 05 ఏ 2969 గల దాని డ్రైవర్ అతివేగంగా, జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఆటోను వెనుక నుండి టక్కరి ఇవ్వగా ఆటోపల్టీలు కొట్టి ముందు వెళ్తున్న బైకుకి తగలగా బైక్ పై ఉన్న వ్యక్తి కింద పడగా కుడిచేయి, కుడికాలు మడమ వద్ద, నడుము వెనుక భాగంలో గాయాలు అయినవి, అదేవిధంగా ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి శక్తి కోటప్ప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు  ప్రారంభించారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన కాలనీ వాసులు

**ఎల్ బి నగర్, జూలై 15(వార్త వేదిక సూర్య)**
నాగోల్ డివిజన్ పరిధిలోని అజయ్ నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దానిలో భాగంగా ముఖ్యంగా



నూతన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, ట్రాన్స్ఫార్మర్స్ ఎర్పాటు చేయాలని, వర్షపునీరు కొన్ని కొన్ని గల్లీల్లో నిల్చుంచుడం జరుగుతున్న నేపథ్యంలో ఔట్ లేట్ ఎర్పాటు చేయాలని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రణాళికబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దానిలో భాగంగా శివారు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రతి ఒక్కరికీ మంచినీటి సౌకర్యం కల్పించడం. అనంతరం రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. అలాగే వర్షపునీరు నిలబడకుండా అధికారులచే చర్చించి తగు ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. నూతన ట్రాన్స్ఫార్మర్స్ కూడా మంజూరు చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిఆర్ యస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,కాలనీవాసులు రామ కృష్ణ, విఠల్ రావు, సంపత్ గుప్తా, వెంకటేశ్వర్, వాసుదేవరావు, బాలచంద్ర, రవికుమార్, గజ్జల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
16, జులై 2025


# సినీ వార్తలు

## 'సంత్ తుకారాం' జూలై 18న విడుదల

ఆదిత్య ఓం దర్శకుడిగా, నిర్మాతగా, హీరోగా ఎన్ని రకాల ప్రయోగాల్ని చేస్తూ ఉన్నారో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు 'సంత్ తుకారం' అంటూ దర్శకుడిగా రాబోతోన్నారు. 17వ శతాబ్దపు మరాఠీ సాధువు-కవి భక్తిని ప్రతిఘటనగా మార్చిన సంత్ తుకారాం జీవితం,



వారసత్వం, సాహిత్య విప్లవం ఆధారంగా ఆదిత్య ఓం ఈ 'సంత్ తుకారం' చిత్రాన్ని రూపొందించారు. ఈ చిత్రంలో ప్రముఖ మరాఠీ నటుడు సుబోధ్ భావే టైటిల్ రోల్‌ను పోషిస్తున్నారు. మరాఠీ, హిందీ సినిమాల్లో భావే తన అద్భుతమైన నటనతో అందరినీ మెప్పించారు. ఇక ఇప్పుడు 17వ శతాబ్దపు సాధువైన సంత్ తుకారం పాత్రలో మెప్పించబోతోన్నారు. ఈ చిత్రం జూలై 18, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్ ను విడుదల చేశారు.

ఈ చిత్రంలో శివ సూర్యవంశీ, షీనా చోహన్, సంజయ్ మిశ్రా, అరుణ్ గోవిల్, శిశిర్ శర్మ, హేమంత్ పాండే, గణేష్ యాదవ్, లలిత్ తివారీ, ముఖేష్ భట్, గౌరీ శంకర్, ట్వింకిల్ కపూర్, రూపాలి జాదవ్, డి.జె. అక్బర్ సామి వంటి ప్రఖ్యాత నటులు కీలక పాత్రలకు జీవం పోశారు. ప్రముఖ నటుడు ముఖేష్ ఖన్నా ఇచ్చిన వాయిస్ ఓవర్ సినిమాకి హైలెట్ కానుంది. నిఖిల్ కామత్, రవి త్రిపాఠి, వీరల్, లావన్ స్వరపరిచిన పాటలు అందరినీ ఆకట్టుకోనున్నాయి. శాస్త్రీయ, జానపద, భక్తి భావాల్ని కలిగించేలా పాటలు ఉండనన్నాయి.

ప్రతి పాట తుకారాం పాత్ర భావోద్వేగ, తాత్విక పరిణామాన్ని ప్రతిధ్వనిస్తుంది. పురుషోత్తం స్టూడియోస్‌తో కలిసి బి. గౌతమ్‌కు చెందిన కర్జన్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం పాన్-ఇండియా వైడ్‌గా రిలీజ్ కాబోతోంది.

## ఎన్టీఆర్, ఎంజీఆర్ ప్రేరణతో 'హరి హర వీరమల్లు'లో పవన్ కళ్యాణ్

పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు' జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం గురించి దర్శకుడు జ్యోతి కృష్ణ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రంలో పవన్ కళ్యాణ్ పాత్రను రూపొందించడానికి దిగ్గజ నటులు ఎన్టీఆర్, ఎంజీఆర్ ల నుండి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ వెల్లడించారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజ వ్యక్తుల మాదిరిగానే పవన్ కళ్యాణ్ లో ఉన్న అద్భుతమైన లక్షణాలను గమనించిన తర్వాతే ఆయన పాత్రను రాయడానికి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ పేర్కొన్నారు. ధర్మపరుడిగా, బలవంతుడిగా మరియు ప్రజల మనిషిగా పవన్ కళ్యాణ్ కి ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొని 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను చాలా జాగ్రత్తగా రూపొందించినట్లు దర్శకుడు జ్యోతి కృష్ణ తెలిపారు. "ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఎంజీఆర్ గారు సందేశాత్మక మరియు నిజాయితీతో కూడిన సినిమాలు చేస్తూ నట జీవితాన్ని కొనసాగించారు. ఈ అంశం నాకు స్ఫూర్తినిచ్చింది. అందుకే 'హరి హర వీరమల్లు'లో 'మాట వినాలి' అనే శక్తివంతమైన మరియు ఆలోచింపజేసే పాటను స్వరపరిచాము. ఈ పాట యొక్క సారాంశం పవన్ భావజాలాన్ని ప్రతిబింబిస్తూ జీవితంలో సానుకూలత మరియు ధర్మాన్ని స్వీకరించడాన్ని తెలియజేస్తుంది. ఈ పాట ప్రేక్షకులను బాగా ప్రభావితం చేసింది." అని జ్యోతి కృష్ణ అన్నారు.

అదేవిధంగా, నటుడిగా ఎన్టీఆర్ యొక్క గొప్ప ప్రదర్శనలు పౌరాణిక మరియు జానపద చిత్రాల నుండి వచ్చాయి. ముఖ్యంగా రాముడు, కృష్ణుడు పాత్రలలో ఆయన ఒదిగిపోయిన తీరు చిరస్థాయిగా నిలిచిపోయింది. "ఎన్టీఆర్ గారు తన శక్తిని మరియు ధర్మాన్ని నిలబెట్టే సామర్థ్యాన్ని సూచించే విల్లు, బాణం పట్టుకున్న శ్రీరాముడిగా అద్భుతంగా చిత్రీకరించబడ్డారు. ఈ అంశం నుండి ప్రేరణ పొంది, 'హరి హర వీరమల్లు'లో పవన్ గారి కోసం విల్లు, బాణాన్ని రూపొందించాము. పవన్ కళ్యాణ్ యొక్క శక్తిని సూచించడానికి, న్యాయం కోసం పోరాడటానికి మరియు ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రతీకగా ఈ ఆయుధాలు రూపొందించబడ్డాయి." అని జ్యోతి కృష్ణ వివరించారు.

అలాగే తాను స్క్రిప్ట్ రాస్తున్నప్పుడు ప్రజలు పవన్ కళ్యాణ్‌ను కథానాయకుడిగా కాకుండా నాయకుడిగా చూస్తున్నారని గ్రహించానని ఆయన అన్నారు. "కథనాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేలా ప్రతి సన్నివేశాన్ని ప్రత్యేకంగా సృష్టించాలనుకున్నాను." అని జ్యోతి కృష్ణ చెప్పారు.



## "త్రిముఖ" టైటిల్ మోషన్ పోస్టర్

మనసును కదిలించే థ్రిల్లర్‌గా రూపొందుతున్న "త్రిముఖ" చిత్రం నుంచి టైటిల్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ చిత్రంలో యోగేష్ కల్లే, సన్నీ లియోన్, ఆకృతీ అగర్వాల్, మొట్టా రాజేంద్రన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇది ఒక సైకలాజికల్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు త్వరలో రానుంది. టైటిల్ మోషన్ పోస్టర్‌లో ప్రతి ఫ్రేమ్ కూడా సస్పెన్స్‌తో నిండి ఉంది. ఒక మానవ మెదడు, దాని చుట్టూ చుట్టుముట్టిన విద్యుత్ కరెంట్ వేగం, రహస్యాలతో నిండిన కన్ను, దురుద్దేశంతో ఉన్నట్లు కనిపించే సూది, చివరగా రెండు ఉగ్ర గద్దల మధ్య ఉత్కంఠ పుట్టించే చీకటి శైలి అని కలిసి త్రిముఖ ఒక సైంటిఫిక్ సైకలాజికల్ థ్రిల్లర్ గా రూపుదిద్దుకుంటుంది. "ఇది సాధారణ పోస్టర్ కాదు, ఈ పోస్టర్ త్రిముఖ చిత్రం పైన కొంత ఆసక్తి కలుగజేస్తుంది. పోస్టర్ లాగానే మా చిత్రం కూడా అంత కొత్తగా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. త్రిముఖ ఒక రహస్య కథ. ఒక మానసిక ప్రయాణం. ఒక నమ్మలేని వాస్తవం. త్వరలో థియేటర్లలో వాస్తవాన్ని చూపేందుకు సిద్ధమవుతోంది.




## రియలిస్టిక్ లవ్‌స్టోరీ 'ఉసురే' ట్రైలర్

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చూస్తుంటే ఇదొక సహజమైన, వైవిధ్యమైన ప్రేమకథలా అనిపిస్తుంది. ప్రతి సన్నివేశం ఎంతో రియలిస్టిక్‌గా అనిపిస్తుంది. ప్రముఖ హీరోయిన్ రాశి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తుందని అర్థమౌతుంది. యథార్థ సంఘటనల ప్రేరణగా రూపొందిన ఈ ప్రేమకథ అందరి హృదయాలను హత్తుకునే విధంగా ఉంటుందని, ముఖ్యంగా నేటి యువతకు ఈ సినిమా ఎంతో బాగా నచ్చుతుందని తెలుస్తోంది. ఇక దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ " ట్రైలర్‌కు ఎంతో మంచి స్పందన వస్తోంది. ముఖ్యంగా హీరో, హీరోయిన్ నటన, వారి మధ్య వచ్చే సంభాషణలు ఎంతో రియల్‌స్టిక్‌గా ఉన్నాయని అందరూ ప్రశంసిస్తున్నారు. ఇదొక వైవిధ్యమైన ప్రేమకథ. ఎంతో రియలిస్టిక్ అప్రోచ్‌తో ఈ ప్రేమకథ అందరి హృద



యాలకు హత్తుకుంటుంది. సమాజంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించాం. రొమాన్స్, కామెడి, డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి అంశం ఎంతో ఆస్తకికరంగా, ఉత్కంఠగా ఉంటుంది. కొత్తదనం కోరుకునే తెలుగు ప్రేక్షకులకు ఈ చిత్రం తప్పకుండా నచ్చుతుంది' అన్నారు.

# స్పోర్ట్స్ | SPORTS

## మరోసారి నిరాశపరిచిన కరుణ్ నాయర్

లార్డ్స్ వేదికగా జరుగుతున్న ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ మూడో టెస్టులో భారత బ్యాటర్ కరుణ్ నాయర్ మరోసారి నిరాశపరిచాడు. కీలక సమయంలో బ్యాటింగ్‌కు వచ్చి పెద్దగా పరుగులు చేయకుండానే ఔటవడంతో సోషల్ మీడియాలో అభిమానుల ఆగ్రహానికి గురయ్యాడు. ట్రిపుల్ సెంచరీ వీరుడిగా పేరు తెచ్చుకున్న కరుణ్ నాయర్, సుదీర్ఘ విరామం తర్వాత టెస్టు జట్టులోకి రీఎంట్రీ ఇచ్చినప్పటికీ, తన ప్రదర్శనతో ఆకట్టుకోలేకపోతున్నాడు. దీంతో అభిమానులు శ్రేయాస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంగ్లాండ్ పర్యటనలో కరుణ్ నాయర్ వరుసగా విఫలమవుతున్నాడు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన ఐదు ఇన్నింగ్స్‌లలో నాయర్ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అవ్వగా, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 20 పరుగులు మాత్రమే చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో 31, 26 పరుగులు మాత్రమే చేశాడు. ఇక లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేసి మంచి ఆరంభాన్ని పొందినప్పటికీ, దానిని భారీ స్కోర్‌గా మలచలేకపోయాడు. మొత్తం మీద ఈ సిరీస్‌లో కరుణ్ నాయర్ ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్ లలో 0, 20, 31, 26, 40, 14 పరుగులు చేశాడు. పేలవమైన ప్రదర్శన కారణంగా, కరుణ్ నాయర్ టెస్ట్ కెరీర్ ఇంగ్లాండ్ పర్యటనలోనే ముగియవచ్చు. ట్రిపుల్ సెంచరీ చేసిన ఆటగాడిగా, దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి జట్టులోకి వచ్చిన నాయర్, అంతర్జాతీయ స్థాయిలో తన ఫామ్‌ను కొనసాగించలేకపోతున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కరుణ్ నాయర్ వరుస వైఫల్యాలపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్స్ నడుస్తున్నాయి. అభిమానులు "నాయర్ ఖేల్ ఖతం", "ఇక దేశవాళీ క్రికెట్ ఆడుకో" అంటూ తీవ్రంగా స్పందిస్తున్నారు. కీలకమైన టెస్టు సిరీస్‌లో ఒక సీనియర్ బ్యాటర్ నుంచి ఇలాంటి ప్రదర్శనను ఊహించలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అదే సమయంలో, చాలా మంది అభిమానులు శ్రేయాస్ అయ్యర్‌ను టెస్టు జట్టులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. శ్రేయాస్ అయ్యర్ ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. అతను రంజీ ట్రోఫీలో ముంబై తరపున కీలకమైన సెంచరీలు సాధించి ఫామ్‌లో ఉన్నాడు. ముఖ్యంగా, అతను దూకుడైన బ్యాటింగ్‌తో పాటు ఒత్తిడిలో నిలబడగల సత్తా ఉందని నిరూపించుకున్నాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో, మధ్య వరుసలో బ్యాటింగ్ భారాన్ని మోయగల సత్తా శ్రేయాస్ అయ్యర్‌కు ఉందని అభిమానులు విశ్వసిస్తున్నారు. గతంలో టీ20, వన్డే ఫార్మాట్లలో అయ్యర్ అద్భుతమైన ప్రదర్శనలు చేయడమే కాకుండా, టెస్టుల్లో కూడా మంచి ఆరంభాలను ఇచ్చాడు. అతనికి జట్టులో తగినన్ని అవకాశాలు లభించడం లేదని కూడా పలువురు అభిప్రాయపడుతున్నారు. కరుణ్ నాయర్ ప్రస్తుత ప్రదర్శన సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. నాలుగో టెస్టుకు అతడిని తుదిజట్టు నుంచి తప్పించాలనే డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. అతని స్థానంలో ఫామ్‌లో ఉన్న శ్రేయాస్ అయ్యర్‌కు అవకాశం కల్పించాలనే వాదనకు బలం చేకూరుతోంది. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే వాదనతో పాటు, సీనియర్ ఆటగాళ్లకు కూడా తగినన్ని అవకాశాలు ఇవ్వాలనే మరో వాదన కూడా ఉంది. ఈ పరిస్థితుల్లో భారత జట్టు యాజమాన్యం, సెలెక్టర్లు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.



## ఉత్కంఠ పోరులో.. లార్డ్స్ చేజారె

### రెండో ఇన్నింగ్స్‌లో 170 ఆలౌట్
### 22 పరుగులతో ఇంగ్లండ్ విజయం
### జడేజా అజేయ అర్థసెంచరీ

ఆహా.. ఇది కదా టెస్టు క్రికెట్ మజా అంటే.. టీ20 జోరులో ఐదు రోజుల ఆటను బోరింగ్‌గా ఫీలయ్యే నేటి తరానికి విఖ్యాత లార్డ్స్ మైదానంలో భారత్ సాగించిన పోరాటాన్ని చూపాల్సిందే.. 193 పరుగుల ఛేదనలో 112 రన్స్‌కే 8 వికెట్లు కోల్పోయిన గడ్డు స్థితిలో జడేజా వీరోచితంగా నిలబడిన తీరు అపూర్వం. మరో ఎండ్‌లో బుమ్రా, సిరాజ్ ఏపాటి క్రీజులో నిలుస్తారులే అని అంతా భావించినా.. చక్కటి వ్యూహంతో జడేజా వీరి అండతోనే భారత్ పోరాటాన్ని మరో 35 ఓవర్లపాటు



కొనసాగించి టెస్టుపై ఆశలు రేపాడు. కానీ ఆఖరి సెషన్ ఆరంభంలో విజయానికి 22 పరుగుల దూరంలో భారత్ అద్వితీయ సమరానికి చెక్ పడింది. తొలి సెషన్‌లో నాలుగు కీలక వికెట్లతో దెబ్బతీసి పైచేయి సాధించిన ఇంగ్లండ్ చివరికి మూడో టెస్టును దక్కించుకుంది.

ఇంగ్లండ్‌తో ఉత్కంఠ భరితంగా ముగిసిన మూడో టెస్టులో టీమిండియా పోరాటం ఫలితాన్నివ్వలేదు. టెయిలెండర్ల అండతో విజయం కోసం పట్టు వదలకుండా ప్రయత్నించినా దురదృష్టం వెంటాడింది. ఫలితంగా 193 పరుగుల ఛేదన కోసం బరిలోకి దిగిన గిల్ సేన ఆదివారం చివరి రోజు రెండో ఇన్నింగ్స్‌లో 170 పరుగులకు ఆలౌటైంది. దీంతో 22 పరుగుల తేడాతో గట్టెక్కిన ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీసలో 2-1తో ఆధిక్యం సాధించింది.

జడేజా (181 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 61 నాటౌట్), రాహుల్ (39) మాత్రమే రాణించారు. స్టోక్స్, ఆర్చర్‌లకు మూడేసి, కార్స్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 387, భారత్ 387 పరుగులు సాధించగా.. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 192 రన్స్ చేసింది. స్టోక్స్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

### వణికించిన ఆర్చర్

58/4 ఓవర్‌నైట్ స్కోరుతో ఆఖరి రోజు ఛేదన ఆరంభించిన భారత జట్టు రాహుల్, పంత్ (9) బ్యాటింగ్‌పైనే ఆశలు పెట్టుకుంది. కానీ విజయం కోసం మరో 135 పరుగులు కావాల్సి ఉండగా, అటు ఇంగ్లండ్ పేసర్ల సవాల్‌ను వీరితోపాటు ఇతర బ్యాటర్లు కూడా సరిగ్గా ఎదుర్కోలేకపోయారు. ఫలితంగా తొలి సెషన్ ముగిసే సరికి 112/8 స్కోరుతో పీకల్లోతు కష్టాల్లో పడింది. రాహుల్, పంత్ క్రీజులో నిలిస్తే గెలుపు సులువే అని అంతా భావించారు. కానీ ఈ జోడీ 18 బంతుల తేడాతో పెవిలియన్‌కు చేరింది. వేలి నొప్పితో బాధపడుతున్న పంత్.. ఆర్చర్ పేస్‌ను ఆడేందుకు ఇబ్బందిపడ్డాడు. అయితే తన ఓవర్లలోనే రెండు ఫోర్లు బాదినా ఓ అద్భుత బంతికి బౌల్డయ్యాడు. ఇక కాసేపటికే కీలక రాహుల్‌ను స్టోక్స్ ఎల్బీ చేయగా, తర్వాతి ఓవర్‌లో సుందర్‌ను సూపర్ రిటర్న్ క్యాచ్‌తో ఆర్చర్ అవుట్ చేశాడు. ఇలా తొలి గంట ఆటలోనే మూడు వికెట్లు కోల్పోయి 82/7 స్కోరుతో నిలిచింది. ఈ స్థితిలో చివరి స్పెషలిస్ట్ బ్యాటర్లు జడేజా-నితీశ్ పట్టు వదలకుండా క్రీజులో నిలిచి బౌలర్లను విసిగించారు. చివరి ఓవర్‌లో నితీశ్‌ను పేసర్ వోక్స్ అవుట్ చేయడంతో 112/8తో జట్టు బ్రేక్‌కు వెళ్లింది. తొలి సెషన్‌లో స్టోక్స్ వరుసగా 9 ఓవర్లు వేయడం విశేషం.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**